## రైతులకు సబ్సిడి ధరతో ఉలవల పంపిణీ



ఉలవలు పంపిణీ చేస్తున్న దృశ్యం

అగళి, డిసెంబర్ 3 ప్రభాతవార్త

ప్రభుత్వం రైతులకు సబ్సిడితో ఉలవలను పంపిణీ చేస్తోంది. అందులో భాగంగా అగళి మండలానికి దాదాపు 250 క్వింటాళ్ల ఉలవలు సరఫరా కాగా అన్ని పంచాయితీల్లోని రైతు సేవా కేంద్రాల ద్వారా ఉలవలను పంపిణీ చేశారు. ప్రభుత్వం రైతులకు ఉలవలనే కాదు, సబ్సిడి వేరుశనగ, సబ్సిడితో డ్రిప్, స్ప్రింక్లర్ పరికరాలు, పనిముట్లు, ఎరువులు మందులు ఇస్తోందని, సాగుకు రైతు కష్ట పడకుండా ఉండాలన్న ఉద్దేశ్యంతో అన్నదాత సుఖీభవ కింద 20వేలు అందజేస్తోందని, ఇప్పటికే రెండు విడతల నగదు రైతుల ఖాతాల్లో జమా అయ్యాయని, ఇది మంచి ప్రభుత్వం అని జడ్పిటిసి ఉమేష్, ఎంపిపి రేణుకా కామరాజు, మార్కెట్‌యార్డు డైరెక్టర్లు శివరాములు, కెంచు యాదవ్ అన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఏఈఓ రాజేశ్వరి, లక్ష్మీకాంత్, రవికుమార్, మల్లిక, జయరామ్, కన్వీనర్ తిప్పేస్వామి, సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, జయరామ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వికలాంగుల అంతర్జాతీయ దినోత్సవం



ప్రశంసాపత్రం అందజేస్తున్న దృశ్యం

అగళి, డిసెంబర్ 3 ప్రభాతవార్త

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో ఘంగా నిర్వహించారు. వికలాంగులు ఆత్మస్థైర్యంతో ఉండాలని వికలాంగులపై ఎవరు చిన్నచూపు చూడకూడదని ఎంఈఓ కృష్ణమూర్తి రాజు అన్నారు. ఆత్మస్థైర్యంతో ఇటీవల మడకశిర నియోజకవర్గంలోని హేమావతి ప్రాంతానికి చెందిన దివ్యాంగురాలు మహిళా వరల్డ్‌కప్ విజేతగా నిలిచారని, అలాంటి వారినిని స్ఫూర్తిగా తీసుకుని జీవిఇంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 చంద్రశేఖర్‌నాయుడు, ఓబులేసు, తిప్పేస్వామి, పుష్పవతి, ఫిజియోథెరఫీ డాక్టర్ రమేష్, షబ్బీర్, ఉమేష్, దివ్యాంగవిద్యార్థులు పాల్గొన్నారు. ఈ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

### లిటిల్ ఏంజిల్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో

## వల్లభాయ్ పటేల్ జయంతి వారోత్సవాలు



మొక్కలు నాటుతున్న దృశ్యం

పెనుకొండ డిసెంబర్ 3 (ప్రభాతవార్త)

లిటిల్ ఏంజిల్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ వారి సహకారంతో నిర్వహిస్తున్న సర్దార్ వల్లభాయ్ పటేల్150వ జయంతి వారోత్సవాలలో భాగంగా బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు హై స్కూల్ విద్యార్థిని, విద్యార్థులచే మొక్కలు నాటడం జరిగింది. పచ్చదనం ప్రగతికి మెట్లు, మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి, చెట్లు వానలకు పిలుపు, అడవులకు నిప్పు పెట్టరాదు వాతావరణ కాలుష్యానికి గురిచేయరాదు, అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులచే మొక్కలు నాటించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలు మన పెనుకొండలో లిటిల్ ఏంజిల్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వహించడం ఎంతో గర్వకారణంగా ఉందని తెలిపారు. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించి, ప్రజల ఆరోగ్యాన్ని రక్షించడానికి ఈరోజు మొక్కలు నటించడం ఎంతో మంచి కార్యక్రమమని తెలిపారు. మొక్కలు గురించి విద్యార్తిని, విద్యార్థులకు కలిగే ప్రయోజనాలు ను తెలియజేసారు. సంస్థ అధ్యక్షులు ఎం జాఫర్ వలి ని అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుదర్శన్, సోషియల్ అధ్యాపకులు మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శివన్న, ఎన్జీవో శ్రీనివాసులు రెడ్డి, సత్యనారాయణ, చెక్కిరెడ్డి, విశ్రాంతి ఉపాధ్యాయులు ఎం భాస్కర్, హై స్కూల్ హెడ్మాస్టరు మరియు పెనుకొండ ఎంఈఓ రాఘవయ్య, హైస్కూల్ అధ్యాపకులు ఇస్మాయిల్, పి ఈ టి నాగభూషణం , అధ్యాపక బృందం, హెచ్ఆర్ సిసిఐ డివిజన్ అధ్యక్షులు ఎం ఎన్ మూర్తి, హ్యాండ్స్ సంస్థ ప్రతినిధి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతులకు ప్రోత్సాహం అందించాలి

కొత్తచెరువు డిసెంబర్ 3 ప్రభాతవార్త

విభిన్న ప్రతిభావంతుల కు ప్రోత్సాహం అందిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని జిల్లా జడ్జ్ మజీద్ సయ్యద్ అన్నారు కొత్తచెరువు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభా వంతుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి జిల్లా జడ్జ్ మజీద్ సయ్యద్, ఎంఈఓ లు గోపాల్ నాయక్, సోమశేఖర్ నాయుడు, జయచంద్ర, హెచ్ఎం గోపాల్, విశ్రాంతి ఉపాధ్యాయులు నాగేంద్ర ప్రసాద్, సీఐ మారుతి శంకర్, మెప్మా పిడి రమాదేవి పాల్గొన్నారు ఈ సందర్భంగా దివ్యాంగులను ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలో వీరిని ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు వీరికి తగిన ప్రోత్సాహం అందించడం వల్ల మంచి విద్యాభ్యాసం చేయగలరన్నారు , సమాజంలో ప్రతి ఒక్కరు వీరికి ప్రత్యేక గౌరవం గుర్తింపు కలిగినప్పుడే వారిలో ఆత్మ స్థైరంపొందుతుందన్నారు. జిల్లాస్థాయి పారా స్పోర్ట్స్ ను దివ్యాంగులకు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు బుక్కపట్నం పుట్టపర్తి కొత్తచెరువు భవిత సెంటర్ విద్యార్థులకు లంచ్ బాక్స్ ల ను రిటైర్డ్ టీచర్ నాగేంద్రప్రసాద్ బహుకరించారు ఈ సందర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయుల నాగేంద్రప్రసాద్ ను పలువురు నేతలు ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమం లో ఐఈఆర్టీలు రమేష్ బాబు, పద్మజ అరుణ ఐ సి డి ఎస్ ప్రభావతి ఆర్ డి టి జీవో శివ తదితరులు పాల్గొన్నారు.



విభిన్న ప్రతిభావంతులకు బహుమతులు ప్రధానం చేస్తున్న దృశ్యం.

## పంచ సూత్రాలు పాటించండి.. అధిక దిగుబడులు సాధించండి..!

**-వ్యవసాయశాఖ ఏడీఏ ఎస్.సత్యనారాయణ, ఏవో బి.రామకృష్ణుడు**
**-రాకెట్లతో రైతన్న మీకోసం సర్వే ప్రోగ్రాంపై వర్క్‌షాప్ నిర్వహణ**
**-హాజరైన శాస్త్రవేత్తలు రెడ్డిపల్లి ఏఆర్ఎస్ కళ్యాణి, నరసింహులు**



రైతన్న మీకోసం సర్వే గ్రామం మీద వర్క్‌షాపు కార్యక్రమంలో మాట్లాడుతున్న మండల వ్యవసాయాధికారి బి.రామకృష్ణుడు

ఉరవకొండ, డిసెంబరు 3 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచనల మేరకు రైతులు పంచ సూత్రాలను పాటించి పంటలు సాగుచేసి అధిక దిగుబడులు పొందాలని ఏడీఏ ఎస్.సత్యనారాయణ, ఎంఏవో బి.రామకృష్ణుడు సూచించారు. మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో బుధవారం రైతన్న మీకోసం సర్వే ప్రోగ్రాంపై వర్క్‌షాపు నిర్వహించగా వారితోపాటు రెడ్డిపల్లి వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు కళ్యాణి, నరసింహులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్ల రైతు సేవా కేంద్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్వహించిన వర్క్‌షాప్ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతులకు చూపించారు. ఈ సందర్భంగా రైతు సేవా కేంద్రాల పరిధిలో కావలసిన యంత్ర పరికరాలు, ఇతర రాయితీ డ్రిప్పు, స్ప్రింక్లర్ పరికరాలు ఎన్ని అవసరమో రైతులతో చర్చించి అంచనాలు రూపొందించారు. ఏడీఏ ఎస్.సత్యనారాయణ, ఎంఏవో బి.రామకృష్ణుడు మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవడానికి పాటించాల్సిన పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయశాఖతోపాటు ఉద్యానశాఖ, మత్స్యశాఖ, పశుసంవర్ధకశాఖల పరిధిలోనూ అవసరమైన ఉపకరణాలు తదితరాలపై అంచనాలు రూపొందించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామి రెడ్డి తాగునీటి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




సిఐటియు రిలే దీక్షలు చేపడుతున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 3, ప్రభాతవార్త

కళ్యాణదుర్గం నియోజకవర్గంలో పనిచేస్తున్న శ్రీరామిరెడ్డి తాగునీటి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి హెచ్ రాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కళ్యాణదుర్గం పట్టణంలో బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే దీక్షకు సంఘీభావం తెలిపారు. ఆయన మాట్లాడుతూ శ్రీరామి రెడ్డి తాగునీటి కార్మికుల పట్ల రాజకీయ వేదింపులకు పాల్పడటాన్ని ఖండించారు. కార్మికుల చేత ఖాళీ పత్రాలపై బలవంతంగా సంతకాలు చేయించడం, కొందరిని కార్మికుల విధుల నుండి తొలగించడం దుర్మార్గమన్నారు. కార్మికులను వేధిస్తున్న కాంట్రాక్టర్ ను తక్షణమే అరెస్ట్ చేసి తొలగించిన వారిని విధుల్లోకి తీసుకోవాలన్నారు. వారి కనీస వేతనాన్ని పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

## మండలంలో రైతన్న మీకోసం వారోత్సవాలు




మాట్లాడుతున్న దృశ్యం

అమరాపురం డిసెంబర్ 3 ప్రభాతవార్త

అమరాపురం మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో రైతన్న మీకోసం వారోత్సవాల గ్రామసభలు బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అమరాపురం మండల కేంద్రం నందు ఎంపీడీవో కార్యాలయంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో రామారావు మాట్లాడుతూ రైతన్న మీకోసం ద్వారా రైతును లాభసాటిగా ముందుకు తీసుకెళ్లడానికి ప్రభుత్వం కృషి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలియజేసిన ఐదు సూత్రాలను వివరించారు. సింగిల్ విండో ప్రెసిడెంట్ గణేష్ మాట్లాడుతూ రైతులకు లాభసాటిగా మరియు సంక్షేమ పథకాలను అందించిన ఘనత చంద్రబాబుదే అన్నారు. సింగల్ విండో ద్వారా రైతులకు అందే ప్రయోజనాలను వివరించారు, ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు మారుతి ప్రసాద్, మాజీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, సింగిల్ విండో డైరెక్టర్ దాదా పీర్, రైతు సేవా కేంద్రాల అధికారులు జడ్పీఎన్ఎఫ్ సిబ్బంది, రైతులు మండల నాయకులు పాల్గొనడం జరిగింది.

## ప్రతిభకు శారీరక వైకల్యం అడ్డురాదు



బహుమతులు అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

వజ్రకరూర్, డిసెంబర్ 3 ప్రభాతవార్త

ప్రతిభకు శారీరకవైకల్యం అడ్డు కాదని ఎంఈఓ 2 తిమ్మప్ప తెలిపారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. దివ్యాంగ పిల్లలు సాధారణ పిల్లలతో సమానంగా చదువులలోను, ఆటలలో రాణించాలన్నారు. భవితా కేంద్రంలో జరిగే కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐఆర్పీలు సురేష్, ఐఈడీ రంగస్వామి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## నేడు కన్నేపల్లి బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

కళ్యాణదుర్గం డిసెంబర్ 3 ప్రభాతవార్త

ఈనెల 4వ తేదీ గురువారం వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారని ప్రజా వేదిక ఒక ప్రకటనలో తెలిపింది ఉదయం: 06:00 గంటలకు రాయదుర్గం రోడ్డులో ఏర్పాటు చేయబడిన నగరవనంను సందర్శిస్తారు. అనంతరం ఉదయం: 07:30 గంటలకు అన్నా క్యాంటీన్ న్ను పర్యవేక్షిస్తారు. తరువాత ఉదయం: 09:30 గంటలకు బ్రహ్మసముద్రం మండలం కన్నెపల్లి గ్రామం వద్ద బ్రిడ్జి నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొంటారు.

## విభిన్న ప్రతిభావంతులను ఆదరిద్దాం



విద్యార్థికి బహుమతి ప్రదానం చేస్తున్న ఎంఈఓ సుధాకర్ నాయక్

బత్తలపల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త

సమాజంలో విభిన్న ప్రతిభావంతుల పట్ల నిర్లక్ష్య ధోరణి విడనాడాలని, వారిని కూడా సకలాంగులతో సమానంగా ఆదరిద్దామని ఎంఈఓ సుధాకర్ నాయక్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని భవిత కేంద్రం. నార్త్ ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఎంఈఓ మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలకు ప్రభుత్వం నుంచి లభించు సౌకర్యాలు, రిజర్వేషన్లు, దివ్యాంగుల చట్టం, అలవెన్సు గురించి భవితా సెంటరులో పిల్లలకు లభించు ప్రత్యేక విద్య ఫజియోథెరఫీ. ఉపకరణలు గురించి వివరించారు. ఈ సౌకర్యాలను ఉపయోగించుకుంటూ పిల్లలను సెంటరుకు తప్పించుకోకుండా పంపించాలని తల్లిండ్రులకు సూచించారు. ఇంటి దగ్గర కూడా ఫిజియోథెరఫీ అప్పుడప్పుడు చేసుకోవాలన్నారు. భవిత కేంద్రం ఐఈఆర్టి బాదిరెడ్డి భవిత సెంటర్ నివేదిక చదివి వినిపించారు. దివ్యాంగ పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు వచ్చిన అహుతులను అలరించాయి. పిల్లలను సెంటరులో చేర్చిన తర్వాత వారిలో వచ్చిన మార్పులను అభివృద్ధిని వివరించారు. జిల్లా స్థాయిలో రన్నింగ్ 100 మీటర్లు స్పోర్ట్స్ లో ప్రథదు స్థానం సాదించిన చింటు, ద్వితీయ స్థానంలో నిలిచిన సాజీబ్, 200 మీటర్లు రన్నింగ్లో ద్వితీయ స్థానంలో నిలిచిన హర్షవర్ధన్లకు బహువంతులు ప్రదానం చేశారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని ఆటలు, పోటీలలోనూ, చదువుల్లోనూ రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరసింహులు. ఎమ్మార్సీ సిబ్బంది చంద్ర, బాలాజీ, మంజుల, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రాలలో రైతన్న మీకోసం కార్యక్రమం



సమావేశంలో మాట్లాడుతున్న సహకార సంఘం అధ్యక్షుడు శ్రీరామ్ రెడ్డి

పుట్టపర్తి టౌన్, డిసెంబర్ 3, ప్రభాతవార్త

పుట్టపర్తి మండల పరిధిలో వెంగళమ్మ చెరువు రైతు సేవా కేంద్రంలో రైతన్నా మీకోసం కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. బుధవారం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వెంగళమ్మ చెరువు వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు శ్రీరామ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల ఆదాయాన్ని పెంచే విధంగా అమలు చేస్తున్న పంచ సూత్రాల గురించి వివరించారు. అదేవిధంగా కాలానుగుణంగా డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలని సూచించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అధిక దిగుబడులను ఇచ్చే పంటలతో పాటు సేంద్రియ వ్యవసాయాన్ని చేయాలని, ప్రభుత్వం అందిస్తున్న అన్నదాత సుఖీభవ, 90 శాతంతో అందిస్తున్న డ్రిప్పు స్పిన్కర్ల పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని, అదేవిధంగా పట్టు పరిశ్రమ, వ్యవసాయ అనుబంధ రంగాలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన కార్యదర్శి వేమారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగులను ఎగతాళి చేయరాదు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ శ్రీధర్

రొళ్ల డిసెంబర్3 ప్రభాతవార్త:

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మండలంలోని భవిత కేంద్రం నందు దివ్యాంగుల దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ పాల్గొన్నారు. ముందుగా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ.. ఐక్యరాజ్యసమితి 1992లో డిసెంబర్ 3 తేదీన ప్రపంచ దివ్యాఅంగుల దినోత్సవంగా అధికారికంగా ప్రకటించిందన్నారు. దివ్యాంగుల చట్టాలు హక్కుల పై తెలియజేశారు. వికలాంగుల పిల్లలను గౌరవించాలని వారిని కుంటి, గుడ్డి ,మూగ, అని ఎగతాళి చేయరాదన్నారు. చెప్పుడు అడ్డ పేరు వద్దు అసలు పేరు ముద్దు అని నినాదాన్ని తెలియజేశారు. దివ్యాంగులకు ఉన్న రిజర్వేషన్ల వారికి ఉద్యోగ అవకాశాల మరియు ఆటల లో నైపుణ్యం ద్వారా కూడా ఉద్యోగాలు వచ్చిన వారి గురించి తెలియజేశారు. తల్లిదండ్రులకు పిల్లల విషయంలో సూచనలు సలహాలు పాటించాలన్నారు. చివరగా పిల్లలకు బహుమతులు అందజేసి మిఠాయినీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏటిఎల్ ఓబులేష్, జీవో చలపతి ,ప్రత్యేక ఉపాధ్యాయులు శిరీష ,నరేష్ పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అరుణాచలంలో అఖండ 2 ప్రదర్శన

హిందూపురం డిసెంబర్ 3 ప్రభాతవార్త

హిందూపురానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మంగేష్ ఆధ్వర్యంలో పవిత్ర పుణ్యక్షేత్రం అరుణాచలంలో పౌర్ణమి సందర్భంగా హిందూపురానికి చెందిన భక్తులు గిరి ప్రదక్షణ చేస్తూ సనాతన ధర్మం విశిష్టతతో నిర్మితమైన అఖండ2 విజయవంతం కావాలని ఫ్లెక్సీ చేత పట్టుకుని ప్రదర్శన చేశారు. ప్రతి పౌర్ణమికి లక్షలాదిమంది అరుణాచలంలో గిరిప్రదక్షిణ చేసేందుకు వస్తున్న క్రమంలో హిందూపురం నుంచి 15 మంది యువకులు అక్కడికి చేరుకుని పరమశివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి గిరి ప్రదక్షణ చేస్తూ అఖండ సినిమా బ్యానర్ ప్రదర్శన చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మధు, నాగరాజు, చంద్ర, నవీన్, అంజి, చౌడప్ప తదితరులు ఉన్నారు.




ఫ్లెక్సీ ప్రదర్శన దృశ్యం

## ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

గాండ్లపెంట ప్రభాతవార్త డిసెంబర్ 3

మండల కేంద్రంలోని భవితా కార్యాలయంలో ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి కృష్ణా నాయక్ మాట్లాడుతూ దివ్యాంగులను సవ్యాంగులుగా చూస్తే వారు ఏ స్థాయికి అయినా వెళ్తారని వారికి ఏ స్థాయిలోనైనా ప్రోత్సహిస్తారని పేర్కొన్నారు అదేవిధంగా ప్రతి సంవత్సరం ఘటారుపల్లి మోడల్ స్కూల్ నందు ప్రధానోపాధ్యాయినిగా పనిచేస్తున్న సురేష్ బాబు ఆధ్వర్యంలో వాటర్ బాటిల్స్ ను అందజేశారు ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైభవంగా హనుమద్ వ్రతం



పంచముఖ ఆంజనేయస్వామి మూలవిరాట్, హనుమాన్ పల్లకి సేవ

హిందూపురం టౌన్ డిసెంబర్ 3 ప్రభాతవార్త

మార్గశిర మాసం బుధవారం హనుమద్ వ్రతం వేడుకలు పట్టణంలోని శ్రీ సత్య సాయి నగర్ లో వెలసిన పంచముఖ ఆంజనేయ మంజునాథ స్వామి దేవాలయంలో వైభవంగా జరిగాయి. ఆలయంలోని హనుమాన్, పరమశివుని మూలవిరాట్లకు విశేష అలంకరణ చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకటరాముడు, ప్రధాన అర్చకులు శ్రీరామ శర్మ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తి శ్రద్ధల మ ధ్యహోమాలను నిర్వహించారు. తదుపరి హనుమాన్ పల్లకి సేవ నిర్వహించారు. మహా మంగళహారతి తర్వాత భక్తులకు అన్న సంతర్పణ చేశారు.

## సబ్సిడీతో ఉలవలు పంపిణీ



రైతు సేవ కేంద్రంలో ఉలవలు పంపిణీ చేస్తున్న టిడిపి నేతలు

బత్తలపల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త

రైతులు ఉలవలు సాగు చేయడానికి ప్రభుత్వం 80 శాతం సబ్సిడీతో ఉలవలు పంపిణీ చేపట్టింది. బుధవారం మండలంలోని బత్తలపల్లి, అప్పరా చెరువు రైతు సేవా కేంద్రాలలో రైతులకు 10 కేజీల ఉలవల ప్యాకెట్లు 80శాతం రాయితీతో పంపిణీ చేశారు. రైతు సేవా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు మాత్రమే ఉలవలు పంపిణీ చేస్తున్నట్లు ఏవో ఓబిరెడ్డి తెలిపారు. మండలంలోని 11 రైతు సేవా కేంద్రాలకు పది క్వింటాళ్ల చొప్పున ఉలవలు 110 క్వింటాళ్లు ఉలవలు మండలానికి సరపరా అయినట్లు తెలిపారు. 10 కిలోల బస్తా పూర్తి ధర రూ. 560 రూపాయలు కాగా 80 శాతం సబ్సిడీ పోను రైతు వాటాగా రూ,112 రూపాయలు చెల్లింపుతో ఉలవలు పంపిణీ చేస్తున్నామన్నారు. రాయితీపై తీసుకున్న ఉలవలు సాగు చేసిన రైతులు ఈ పంట నమోదు తప్పనిసరిగా చేయించాలని రైతులకు సూచించారు. అప్పరా చెరువు రైతు సేవ కేంద్రంలో బిజెపి సీనియర్ నాయకులు ఆకులేటి వీరనారప్ప, సత్యనారాయణరెడ్డి, ముసుగు రామచంద్ర, ఆకులేటి వెంకటప్ప, ఆదినారాయణ, కొండారుపల్లి నారాయణస్వామి, పంచాయతీ కార్యదర్శి అనిల్, నవీన్లతో పాటు బత్తలపల్లి రైతు భరోసా కేంద్రంలో బత్తలపల్లి క్లస్టర్ ఇంచార్జ్ నెట్టెం రమణ, యూనిట్ ఇన్చార్జి బత్తల మనోజ్, జూబ్లీహిల్స్ ఇన్చార్జ్ పల్లపోతుల శ్రీరాములు, రామాంజినేయులు తదితరులు రైతులకు ఉలవలు పంపిణీ చేశారు.

## వ్యవసాయ రంగంలో యాక్షన్ ప్లాన్ కోసమే...రైతన్న మీకోసం



సమావేశంలో మాట్లాడుతున్న మండల కన్వీనర్

గోరంట్ల, డిసెంబర్ 2 ప్రభాతవార్త

వ్యవసాయ రంగంలో యాక్షన్ ప్లాన్ రూపొందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతన్న మీకోసం పేరుతో బుధవారం గోరంట్ల మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో అధికార పార్టీ నాయకులు మరియు అధికారులతో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వానవోలు గ్రామ సమీపంలోని శివాలయం ఆవరణలో సమీప ప్రాంత గ్రామాల రైతులతో టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, మాజీ సర్పంచు నరేష్, నిమ్మల శ్రీధర్, సింగిల్ విండో పాయల రమణ, ఎంపిడిఓ కమలాబాయి, మండల వ్యవసాయాధికారి శంకర్‌నాయక్, కదిరి వ్యవసాయ రీసెర్చ్ సెంటర్ సైంటిస్ట్ కిరణ్‌కుమార్‌రెడ్డి తదితరుల నేతృత్వంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి మాట్లాడుతూ పంటల సాగు విధానంలో రైతులు యాక్షన్ ప్లాన్‌ను ఫాలో కావాలని ఇందులో మూడు సీజన్లల్లో భాగంగా ప్రస్తుత రబీ సీజన్ వచ్చే ఏడాది ఖరీఫ్, రబీ పంటల సాగులో పంటల మార్పిడి, వాడాల్సిన ఎరువులు వంటి విషయాలపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రధానంగా మార్కెట్లో డిమాండ్ ఉండే పంటలనే రైతులు సాగు చేసుకోవాలని, తుంపర్లు మరియు బిందు సేద్యం, నూతన యాంత్రిక పరికరాల వాడకం వంటి విషయాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల కన్వీనర్ సంతోష్‌కుమార్, మాజీ ఎంపిటిసి జిలాన్, హరి తదితరులు పాల్గొన్నారు.

## మెళవాయి లో రైతన్న మీ కోసం



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్రకుంచటిగ వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీ నారాయణ

మడకశిర డిసెంబర్ 03 ప్రభాతవార్త

మండల పరిధిలోని మెళవాయిలో బుధవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రైతన్న మీ కోసం వారోత్సవాలలో భాగంగా మడకశిర నియోజకవర్గ శాసనసభ్యులు ఎం ఎస్ రాజు, మాజీ శాసనమండలి గుండుమలతిప్పేస్వామి ల ఆదేశాల మేరకు మెలవాయి పంచాయతీ లో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని రాష్ట్ర కుంచటిగ వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా హజరైన కుంచిటిగ, వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మి నారాయణ మడకశిర అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రొఫెసర్ హరి బాబులు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పథకాల గురించి వివరించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం రైతులు ఎలా చెయ్యాలి అనే దాని గురించి రైతులకు ఘనా జీవామృతం, మరియు ద్రవ జీవామృతం ఎలా చెయ్యాలి అనే దాని గురించి అవగాహన కల్పించారు.

# వామ్మో కనేకల్‌కు రాను రాను

- ఎన్ని బస్సులు మారుతూ పోవాలి
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు



బస్సుల కోసం పడిగా పలు కాస్తున్న ప్రజలు

**కనేకల్లు డిసెంబర్ 03 ప్రభాతవార్త**

కనేకల్లు మండలం నుండి బళ్లారి కళ్యాణదుర్గం హిందూపురం పావుగడ అనంతపురం తదితర పట్టణాలకు వెళ్లాలంటే ప్రజలు రెండు మూడు బస్సులు మారుతూ నానా ఇబ్బందులు పడుతున్నారు. కనేకల్ నుండి పై పట్టణాలకు డైరెక్ట్ గా బస్సు లేనందున ప్రజలు అనంతపురం పోవాలంటే ఉరవకొండ మీదుగా బస్సు మారి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది అలాగే బళ్లారికి వెళ్లాలంటే కనేకల్ క్రాస్ దిగి కనేకల క్రాసుల బస్సు కోసం గంటల తరబడి వేచి ఉండి బళ్లారికి పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది . కనేకల్ పట్టణంలో అనంతపురం గుంటకల్ కళ్యాణదుర్గం హిందూపురం మడకశిర బళ్లారి చెలికెరా బెంగుళూరు ప్రతిరోజు వచ్చేవి పోయేవి 2025 సంవత్సరములో ఇక్కడి నుంచి బస్సులు కనబడకుండా పోయాయి. ఇదే విషయం కళ్యాణ్ దుర్గం ఆర్ ఎం డిపో మేనేజర్ ని అడగగా వివరణ అడగగా కళ్యాణ్ దుర్గం నుంచి కనేకల్ కు రావుటకు బస్సులకు జనాలు బస్సులో లేరని ప్యాసింజర్లు లేరని కలెక్షన్లు లేవని చెప్పారు కానీ కళ్యాణదుర్గం నుండి డైరెక్ట్ గా బళ్లారి కి మాత్రం తోలుతున్నారు. కనేకల్ క్రాస్ మీదుగా వెళుతున్న బళ్లారి బస్సులను కనేకల్ గ్రామంలో ఇది వరకు వచ్చేటివి ఇప్పుడు అవి కూడా రాకుండా అయిపోయాయి ప్రజలు ఇక బస్సులు కనేకల్ గ్రామంలోకి రావడం లేదని తెలిసి కింద మీద పడి బళ్లారికి వెళ్లేవారు కళ్యాణదుర్గం కు వెళ్లేవారు కనేకల్ క్రాస్ కు వెళ్లి అచ్చట నుండి వేరే బస్సుల ద్వారా ఆటోల ద్వారా వెళ్లవలసి పరిస్థితి వచ్చింది. ఇంకా అనంతపురం వెళ్లే వారైతే ఇంక చెప్పే అవసరం లేదు కనేకల్ నుంచి ఉరికొండకు వెళ్లి ఉరుకొండ నుంచి అనంతపురంకి కనేకల్ నుంచి కళ్యాణ్ దుర్గం నుంచి అనంతపురంకి వెళ్ళవలసి వస్తుంది ఇంకా హిందూపురంలో అయితే కనేకల్ నుంచి క్రాస్ కి వెళ్లి క్రాస్ నుంచి కళ్యాణదుర్గం వెళ్లి కళ్యాంత నుంచి హిందూపురం కి వెళ్ళవలసి వస్తుంది ఇంకా బెంగళూరు బస్సులు అయితే శశి మిరా కనేకల్ గ్రామం రానురాను బస్సు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు కనేకల్ ప్రజలని చెబుతున్నారు 20 సంవత్సరాల నుండి ఈ కనేకల్ మండలానికి ఆర్టిసి గ్రహణం పట్టిందని ప్రజలు ఆవేదన వ్యక్తపరిచారు. ప్రజా ప్రతినిధులు మాత్రం ప్రజల రవాణా వ్యవస్థను పట్టించుకోకుండా అడపా దడప బస్సులు నడుపుతూ ప్రజలను ఇబ్బంది పాలు చేస్తున్నారని ప్రజల బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం




బహుమతులు ప్రధానం చేస్తున్న దృశ్యం

**బ్రహ్మసముద్రం డిసెంబర్ 3 ప్రభాతవార్త**

బ్రహ్మ సముద్రం మండల కేంద్రం లో నీ ఐ ఈ అర్ సి సెంటర్ నందు అంతర్ జాతీయ దివ్యంగు ల దినోత్సవం ఘనంగా నిర్వహించ డం జరిగింది ఈ కార్య క్రమం నాకు ముఖ్య అతితులు గా.మండల విద్యాధికారులు 1. ఓబుల పతి. 2కృష్ణా నాయక్..స్థానిక జిల్లాపరిషత్ పాఠశాల ప్రధాన్ ఉపాధ్యాయులు చంద్ర మోళి హాజరయ్యారు. ఈ కార్య క్రమంనుఐ అర్ ఈ టి సి ఉపాధ్యాయులు అరుణ, సుశీల ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా యంఈ ఓలు ప్రసంగిస్తూ దివ్యాంగులు అత్యంత ప్రతిభావంతులని. దివ్యాంగులు ఎంతటిఉన్నత శిఖరాలనయినా అధిరోహించగలరని ప్రశంసించారు. దివ్యాంగులు. అద్భుతాలనుసృష్టించడంలో ఏమాత్రం వెనకంజ వేయని జిల్లా పరిషత్ ప్రధాన ఉపాధ్యాయుడు తెలిపారు అనంతరం దివ్యాంగులకు బహుమతులను అందచేసారు ఈ కార్య క్రమంలో.యం ఈ ఓ లు ఓభుల పతి. కృష్ణ నాయక్.చంద్ర మోళి యం అర్ సి.సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పర్యటన విజయవంతం చేయండి

**బ్రహ్మసముద్రం డిసెంబర్ 3 ప్రభాతవార్త**



శ్రీరాములు

బ్రహ్మసముద్రం మండలం పరిధిలోని కన్నేపల్లి భూపసముద్రం గ్రామాల మధ్య తారు రహదారి వంతెన నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమం గురువారం ఉదయం 9:30 గంటలకు నిర్వహించ నున్నట్లు టీడీపీ మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు చేతులమీదుగా ప్రారంభించ నున్నారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, అధికారులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు తెలిపారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం

**కంబదూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త**



స్వాధీనం చేసుకున్న కర్ణాటక మద్యం

కంబదూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చెన్నంపల్లి, జంబుగుంపల గ్రామాల్లో బుధవారం దాడులు నిర్వహించి అక్రమంగా కర్ణాటక మద్యం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ సునీల్ కుమార్ మీడియా తెలిపారు. నిందితుల వద్ద నుంచి 156 కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్లను స్వాధీన పరచుకుని, కేసులు నమోదు చేయడంతో పాటు వారిని రిమాండ్ కు తరలించినట్లు ఎక్సైజ్ పోలీసులు వెల్లడించారు. ఈ దాడుల్లో ఎన్ఫోర్స్మెంట్ ఎస్సై బాలకృష్ణ, ఎస్సై రాజేంద్రప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల సహాయకుల కోసం దరఖాస్తు చేసుకోండి

**మడకశిర టౌన్ , డిసెంబర్ 3 ప్రభాతవార్త**

మడకశిర మండలంలో వివిధ సబ్జెక్టులకు సంబంధించిన పాఠశాల సహాయకులుగా పనిచేయడానికి అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ భాస్కర్ తెలిపారు. బయాలజీ, హిందీ, సోషియల్, ఉర్దూ, అకాడమిక్ ఇన్స్ట్రక్చర్ పోస్టుల కోసం దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఎంఈఓ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు డిగ్రీ మరియు బి.ఎడ్ అర్హత కలిగిన వ్యక్తులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన పత్రికా ప్రకటనలో బుధవారం తెలిపారు. దరఖాస్తు చేసుకొను వారు డిసెంబర్ ఐదవ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు మండల వనరుల కేంద్రంలో దరఖాస్తులను సమర్పించాలని ఆయన తెలిపారు.

## ఆటో బోల్తా ఇద్దరికీ తీవ్ర గాయాలు

**అగళి, డిసెంబర్3 ప్రభాతవార్త**

మండల పరిధిలోని బొమ్మసనపల్లి గ్రామంలో ఆటో బోల్తాపడడంతో ఇద్దరికి తీవ్ర రక్త గాయాలయ్యాయి. మహేష్ హరీష్ అనువారికి రక్తగాయాలు కావడంతో అగళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్ళగా అక్కడ ప్రథమ చికిత్స చేశారు. మెరుగైన వైద్యం కోసం కర్ణాటక రాష్ట్రం శిర ఆసుపత్రికి గాయపడిన వారిని తరలించారు.

## కంబదూరులో రైతన్న మీకోసం కార్యక్రమం



సీఎం చంద్రబాబు రాసిన లేఖలను రైతులకు అందజేస్తున్న టిడిపీ నాయకులు ,అధికారులు

**కంబదూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త**

కంబదూరు మండల కేంద్రంలోని వ్యవసాయ అధికారి కార్యాలయం నందు బుధవారం రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని ఏవో మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, స్థానిక నాయకులు రైతులతో కలిసి సమావేశం నిర్వహించి, మారుతున్న ఆహారపు అలవాట్లు అనుగుణంగా సాగు పద్ధతులు మార్చుకోవాలని రైతులకు సూచించారు. రైతులు వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలైన పట్టు పరిశ్రమ, పాడి, ఉద్యాన పంటలపై కూడా దృష్టి సారించాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా సీఎం ఇప్పటికే రెండు విడతల్లో 10 వేల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేశారన్నారు. అనంతరం సీఎం చంద్రబాబు రాసిన లేఖలను వారు రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కరణం రామ్మోహన్ చౌదరి, మాజీ ఎంపీపీ దండా వెంకటేషులు,మాజీ సర్పంచ్ శ్రీరాములు, సీనియర్ నాయకులు తిప్పేస్వామి, తలారి ఎర్రి స్వామి, లింగా సురేంద్ర ,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రాజు, మారుతి టిడిపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## మెగా పీటీఎంకు ఆహ్వానం



గ్రామ పెద్దలను ఆహ్వానిస్తున్న పాఠశాల సిబ్బంది

**కుందుర్పి, డిసెంబర్ 3, ప్రభాతవార్త**

కుందుర్పి మండలం అపిలేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 5 న జరిగే మెగా పీటీఎంకు హాజరుకావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిమ్మప్ప ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలకు ఆహ్వాన పత్రాలు అందించారు.

## విత్తన వేరుశెనగను సద్వినియోగం చేసుకోండి



రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**గుడిబండ డిసెంబర్ 3 ప్రభాతవార్త**

రబీ సీజన్లో ప్రభుత్వం సబ్సిడీతో అందించే విత్తన వేరుశెనగ కాయలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వీరనరేష్ రైతులను కోరారు. ఈ సందర్భంగా మండలంలోని రైతులకు రైతు సేవా కేంద్రాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా ప్రతి రైతు సేవ కేంద్రంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించామని అలాగే ముఖ్యమంత్రి చెప్పిన పంచ సూత్రాల గురించి రైతులకు వివరించామని తెలిపారు. అదేవిధంగా ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు శ్రద్ధ చూపాలని, అధిక ఎరువులు వాడకూడదని, ఆరుతడి పంటలను వేయాలని, సూక్ష్మ పోషకాలను పంటకు అందించాలని, పంట మార్పిడి, డ్రిప్, స్ప్రింక్లర్ పరికరాల వాడకం పై రైతులకు వివరించారు. అలాగే రబీ సీజన్ లో బోరు బావులు, నీటి ఆధారం కలిగిన రైతుల కోసం సబ్సిడీ వేరుశనగను పంపిణీ చేయడం జరుగుతుందని, మండలంలోని అన్ని రైతుసేవ కేంద్రాలలో ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విత్తన వేరుశెనగ కాయలు అందుబాటులో ఉందని కావలసిన రైతులు తమ బోరు బిల్లు, ఆధార్ కార్డు, పొలం పాస్ బుక్ ను తీసుకెళ్లి రైతు సేవ కేంద్రంలో నమోదు చేసుకొని విత్తన వేరుశనగ కాయలను పొందాలని తెలిపారు.

## రక్తదానంతో...ప్రాణదానం

**గుత్తి, డిసెంబర్ 3 ప్రభాతవార్త**



కార్మికులు రక్తదానం చేస్తున్న దృశ్యం

రక్తదానం చేయడం వలన ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి పునర్జన్మ ఇవ్వగలమని రైల్వే షెడ్ సీనియర్ డీఎంఈ రమేష్ పేర్కొన్నారు. స్థానిక షెడ్‌లో బుధవారం డీజల్ ఎలక్ట్రికల్ లోకో షెడ్ 62వ వార్షికోత్స వాలు పురస్కరించుకుని రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 112 మంది కార్మికులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎడిఎంఈ జాన్ సబ్, శ్రీనివాసులు, గోవిందరాజులు, అనంతపురం ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ పూజిత, కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ రాష్ట్రపతి జయంతి వేడుకలు



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**గుత్తి, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ 141వ జయంతి వేడుకలను బుధవారం రాష్ట్ర పెన్షనర్ల కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పి ంచారు. స్వాతంత్ర సమర యోధుడిగా, భారత రాజ్యాంగ నిర్మాణంలో ఆయన చురుకైన పాత్ర వహించారని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రామమోహన్, కోశాధికారి కుళ్లాయి బాబు, ఉపాధ్యక్షులు షెక్షావలి, నారాయణరెడ్డి, గోవిందప్ప, శామ్యూల్, నారాయణశెట్టి, చెన్నారెడ్డి, నరసింహులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో న్యాయవిజ్ఞానం పై అవగాహన



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్

**కళ్యాణదుర్గం టౌన్, డిసెంబరు 3, ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ హర్షలత ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞానం పై బుధవారం విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజనీతి శాస్త్రం అధ్యాపకులు శ్యాం ప్రసాద్, ప్రముఖ న్యాయవాది ఉపేంద్ర యాంటీ ర్యాగింగ్, హ్యూమన్ ట్రాఫికింగ్ ఇతర న్యాయపరమైన ప్రాథమిక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సూర్య నాగిరెడ్డి, ప్రభావతి, శేషయ్య ,జోత్న, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

### బాబయ్య స్వామి ఉరుసుకు వచ్చిన భక్తులకు
## భోజనాలు ఏర్పాటు చేసిన మంత్రి సవిత



ఉరుసుకు వచ్చిన భక్తులకు అన్నం వడ్డిస్తున్న మంత్రి సవిత

**పెనుకొండ డిసెంబర్ 3 (ప్రభాతవార్త)**

పట్టణంలో జరుగుతున్న బాబయ్య స్వామి 753వ ఉరుసు సందర్భంగా ఉరుసుకు వచ్చిన బాబయ్య స్వామి భక్తులకు మంత్రి సవిత భోజన వసతి ఏర్పాటుచేసి,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో మంత్రి సవిత స్వయాన భోజనాలు వడ్డించారు.గత 15 సంవత్సరాలుగా బాబయ్య స్వామి ఉరుసుకి విచ్చే భక్తులకు భోజనాలు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఈ వేడుకకు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తాదులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర/ ఉప్పర కార్పొ రేషన్ చైర్మన్ రంగేపల్లి వెంకటరమణ, కూటమి నాయకులు బాబుల్ రెడ్డి, త్రివేంద్ర, సుబ్రహ్మణ్యం, టిడిపి మైనార్టీ నాయకులు,పట్టణ టిడిపి మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, జనసేన నాయకురాలు శ్రీదేవి, కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైల్వే ట్రాక్ పలిశీలించిన రైల్వే డిఆర్ఎం

**గుంతకల్ రైల్వే డిశంబర్ 03: ప్రభాతవార్త**



ట్రైన్ విండో ఇన్స్పెక్షన్ లో పాల్గొన్న డిఆర్

గుంతకల్ డివిజన్ జరుగు తున్నా అభివృద్ధి పనులపై గుంతకల్ డివిజన్ మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా మరియు ఏడిఆర్ఎం సుధాకర్ లు సంబంధిత రైల్వే అధికా రులతో కలిసి తిరుపతి-పకాల-ధర్మవరం మార్గంలో విండో ట్రైలింగ్ ఇన్స్పెక్షన్ నిర్వహించారు. రైల్వే ట్రాక్ స్థితిని పరిశీలించడం మరియు భద్రతా మౌలిక సదుపాయాలను సమీక్షించారు, అభివృద్ధి అవసరమైన ప్రాం తాలను గుర్తించడం,సమయంలో ప్రధానంగా ట్రాక్ జియోమెట్రి, ప్రమాదకర ప్రాంతాల పరిస్థితి,మరియు సంరక్షణ ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు.

## రిజర్వేషన్ రైల్వే తత్కాల్ టికెట్లకు... ఓటీపీ

**గుంతకల్ రైల్వే డిశంబర్ 03: ప్రభాత వార్త**

కొన్ని రోజుల్లో తత్కాల్ టికెట్ల కోసం రిజర్వేషన్‌లో ఓటీపీ ఆధారిత వ్యవస్థను అమలు చేయాలని రైల్వే ప్లాన్ చేస్తున్నాయి. సాధారణ ప్రయాణికులకు తత్కాల్ రిజర్వేషన్ సౌకర్యాన్ని మరింత సులభంగా చేయాలనే ఉద్దేశంతో ఈ వీగిశి ఆధారిత తత్కాల్ రిజర్వేషన్ విధానాన్ని రైల్వేలు ప్రతిపాదించాయి. మొదటగా, రైల్వేలు 2025 జూలైలో ఆన్‌లైన్ తత్కాల్ టికెటింగ్ కోసం ఆధార్ ఆధారిత గుర్తింపును ప్రవేశపెట్టాయి. రెండవ దశలో 2025 అక్టోబరులో, సాధారణ రిజర్వేషన్ల మొదటి రోజు బుకింగ్ కోసం ఓటీపీ ఆధారిత ఆన్‌లైన్ రిజర్వేషన్ వ్యవస్థను అమలు చేశారు. ఈ రెండు కార్యక్రమాలు ప్రయాణికులు విజయవంతంగా స్వీకరించగా, రిజర్వేషన్ వ్యవస్థలో పారదర్శకత మరియు సౌలభ్యాన్ని పెంచాయి. రైల్వేలు 2025 నవంబర్ 17న రిజర్వేషన్ కౌంటర్లలో బుక్ చేసే తత్కాల్ టికెట్ల కోసం వీగిశి ఆధారిత రిజర్వేషన్ విధానంపై పైలట్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించాయి. ప్రస్తుతం ఈ వ్యవస్థను 52 రైళ్లకు విస్తరించారు. ఈ విధానంలో, కౌంటర్‌లో తత్కాల్ టికెట్ బుక్ చేసినప్పుడు, ప్రయాణికుడి రిజర్వేషన్ ఫారమ్‌లో ఇచ్చిన మొబైల్ నంబర్‌కు వీగిశి వస్తుంది. ఆ వీగిశి ధృవీకరణ పూర్తైన తర్వాతే టికెట్ కన్ఫర్మ్ అవుతుంది. మరుసటి కొన్ని రోజుల్లో, మిగిలిన అన్ని రైళ్లకు కూడా ఈ వీగిశి ఆధారిత తత్కాల్ రిజర్వేషన్ వ్యవస్థను కౌంటర్లలో అమలు చేయనున్నారు. తత్కాల్ టికెట్ లో అవకతవకలు అరికట్టడమే కాకుండా, నిజమైన ప్రయాణికులకు అధిక డిమాండ్ ఉన్న టికెట్లు పొందడానికి మెరుగైన అవకాశం కల్పిస్తుంది. రైల్వే టికెటింగ్‌లో పారదర్శకత, ప్రయాణికుల సౌలభ్యం, భద్రత పెంపు వైపు ఇది ఒక ముఖ్యమైన విషయం.

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



దివ్యాంగులను సత్కరిస్తున్న దృశ్యం

**గుంతకల్లు, డిసెంబర్ 3 ప్రభాతవార్త**

ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాం గుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేస్త్రి దొడ్డప్ప, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్‌యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లి అనుకున్న లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. అనంతరం వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న దివ్యాంగులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మిమిక్రీ కళాకారుడు లింగమూర్తి, కమిటీ కార్యదర్శి శంకర్, రక్తదాత వెంకటేష్‌యాదవ్ పాల్గొన్నారు.

## 22వ వార్డులో సంతకాల సేకరణ



సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ నాయకులు

**గుంతకల్లు,డిసెంబర్ 3, ప్రభాతవార్త**

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ బుధవారం పట్టణంలోని 22వ వార్డులో ఇన్‌చార్జ్ నూర్ నిజామి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు గడపగడపకు తిరిగి సంతకాలు సేకరిస్తున్నట్లు నిజామి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఖలీల్, యూత్ వింగ్ నియోజకవర్గం అధ్యక్షులు అబ్దుల్‌బాసిద్, మైనార్టీ సీనియర్ నాయకులు గఫర్‌ఖాన్, నాయకులు నూర్‌బాష, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

## అకాడమీ ఇన్స్ట్రక్టర్ నియామకానికి దరఖాస్తు ఆహ్వానం

- ఎం ఈ ఓ కృష్ణమోహన్

**తాడిమర్రి డిసెంబర్ 3 (ప్రభాతవార్త)**

తాడిమర్రి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ల నియామకానికి మండల విద్యాశాఖ అధికారి ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (హిందీ) పోస్టుకు ఒక ఖాళీఉ ఉంది. ఈ పోస్టుకి అవసరమైన అర్హతలు కలిగిన అభ్యర్థులు 2025 డిసెంబర్ 5వ తేదీ లోపు తమ అప్లికేషన్లు, సంబంధిత సర్టిఫికెట్లు సహా మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం తాడిమర్రి నందు వ్యక్తిగతంగా హాజరై సమర్పించవలసి ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. నియామకం పూర్తిగా పారదర్శకంగా నిర్వహింపబడతుందని తెలిపారు. అయన మాట్లాడుతూ హిందీ బోధనపై ఆసక్తి, అర్హత, అనుభవం కలిగిన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## బ్యాక్టీరియా శిలీంధ్రంవల్ల ఎండు తెగులు వ్యాప్తి..!

-జిల్లా ఉద్యాన అధికారి ఉమాదేవి, కేవీకే శాస్త్రవేత్త యుగంధర్
-నింబగల్లు గ్రామంలో సాగులోవున్న మిరప పంట పరిశీలన



సాగులోవున్న మిరప పంటను పరిశీలిస్తున్న జిల్లా ఉద్యాన అధికారి ఉమాదేవి, కేవీకే శాస్త్రవేత్త యుగంధర్, హెచ్‌వో యామిని తదితరులు

**ఉరవకొండ, డిసెంబరు 3 ప్రభాతవార్త**

మిరప పంట ప్రస్తుతం పూత, కాయ దశలో ఉందని చల్లని వాతావరణంలో భూమిలో తేమశాతం అధికంగా ఉండటంవల్ల బ్యాక్టీరియా, శిలీంద్రంవల్ల ఎండు తెగులు వ్యాప్తి చెందుతోందని జిల్లా ఉధాన అధికారి ఉమాదేవి, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త యుగంధర్ అన్నారు. బుధవారం వారు ఉరవకొండ మండలం నింబగల్లు గ్రామంలో మిరప పంటను స్థానిక ఉద్యాన అధికారి యామినితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండు తెగులు నివారణకు 10 లీటర్ల నీటికి 30 గ్రాములు కాపర్ ఆక్సీక్లోరైడ్, 10 గ్రామాలు స్ట్రెప్టోసైక్లిన్ కలిపి మొక్క మొదళ్ళు తడిచేటట్టుగా పోసుకోవాలన్నారు. వైరస్ తెగుల్లలో జెమిని, ఆకుముడత తెగులు ఎక్కువగా ఉందని గమనించిన అధికారులు ఇది తెల్లదోమ ద్వారా ఒక మొక్క నుండి మరొక మొక్కకు వ్యాప్తి చెందుతుందన్నారు. దీని నివారణకు ఫెరిప్రాక్సిఫిన్ 1.5 ఎంఎల్ లీటరు నీటికి లేదా ఫెన్‌ప్రోపాత్రిన్ 0.5 ఎంఎల్‌ను లీటరు నీటికి లేదా ఈ రెండు కాంబినేషన్ అయితే ఒక ఎంఎల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. బూడిద తెగులు నివారణకు నీటిలో కరిగే గంధకం 3 గ్రాములు లేదా మైకోబ్యుటానిల్ ఒక గ్రాము లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. కొమ్మ ఎండు, కాయ కుళ్ళు తెగులు నివారణకు లీటరు నీటికి ప్రోపికోనజోల్ ఒక ఎంఎల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. నల్ల తామర పురుగువల్ల పూత ఎండిపోయి, రాలిపోవడంవల్ల దిగుబడి తగ్గిపోతుందని దీని నివారణకు రైతులు సామూహికంగా ఎకరానికి 20 నుంచి 30 నీలం లేదా పసుపు రంగు జిగురు అట్టలు పెట్టుకోవాలన్నారు. నివారణకు స్పైరోటెట్రామెట్ 150ఎంఎల్ వోడీ 1.6 ఎంఎల్ లేదా బ్రోఫినలైడ్ 34 ఎంఎల్ లేదా స్పైనాటోరామ్ ఒక ఎంల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. నత్రజని ఎరువులు తగ్గించి వాడుకోవాలని, సూక్ష్మదాతు మిశ్రమం లీటరుకు 5 గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు.

## ఆకట్టుకొంటున్న సులభశైలి సింగిల్ పేజీ తెలుగు క్యాలెండర్..!

-రూపొందించిన ప్రధానోపాధ్యాయుడు బండారు నారాయణస్వామి




సింగల్ పేజీ 2026 తెలుగు వార్షిక క్యాలెండర్ దృశ్యం



బండారు నారాయణస్వామి

**ఉరవకొండ, డిసెంబరు 3 ప్రభాతవార్త**

వివిధ సంస్కృతులలో వివిధ రకాలైన క్యాలెండర్లు అందు బాటులో ఉన్నప్పటికీ ఒక ప్రధానోపాధ్యాయుడు వినూత్న ఆలోచనతో తయారు చేసిన సింగిల్ పేజీ 2026 వార్షిక క్యాలెండర్ అందరినీ ఆకర్షిస్తోంది. ఉరవకొండ పట్టణంలోని మండల పరిషత్ సెంట్రల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయులు బండారు నారాయణస్వామి తన వినూత్న ఆలోచనలతో పోస్టుకార్డు సైజులో తెలుగు అక్షరాలతో సింగిల్ పేజీ క్యాలెండర్‌ను రూపొందించి అందరి ప్రశంసలు అందుకొంటున్నారు. ఈ క్యాలెండర్‌లో నెలలు, తేదీల పట్టికను 12 భాగాలుగా విభజించి అందులో నెలలకు 7 కాలంలను కేటాయించి వాటికి ఎదురుగా తేదీలను పొందుపరుచడం విశేషం. పట్టికలోని మొదటి కాలంలో జనవరి, అక్టోబర్ నెలలను, 2వ కాలంలో మే నెల, 3వ కాలంలో ఆగస్టు నెల, 4వ కాలంలో ఫిబ్రవరి, మార్చి, నవంబర్ నెల, 5వ కాలంలో జూన్ నెల, 6వ కాలంలో సెప్టెంబర్, డిసెంబర్ నెలలు, 7వ కాలంలో ఏప్రిల్, జూలై నెలలను విభజించి అందరికీ అర్థమయ్యే సులభమైన పద్దతిలో క్యాలెండర్‌ను తయారు చేశారు. ఈ సందర్భంగా బండారు నారాయణస్వామి 'ప్రభాతవార్త'తో మాట్లా డుతూ సాధారణ సంవత్సరం ఏరోజుతో అయితే ప్రారంభమవుతుందో అదే రోజుతో ముగుస్తుందన్నారు. ఉదాహరణకు 01-01-2026 గురువారం కాబట్టి 31-12-2026 కూడా గురువారం అవుతుందన్నారు. సాధారణ సంవత్సరంలో జనవరి, అక్టోబర్ నెలలు ఒకే క్యాలెండర్ పోలి ఉంటాయని, ఫిబ్రవరి, మార్చి, నవంబర్ నెలలు ఒకేరోజుతో ప్రారంభమవుతాయని ఆయన వివరించారు.

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



కేక్ కట్ చేస్తున్న ఎం ఈ ఓ, ఉపాధ్యాయులు

**తాడిమర్రి డిసెంబర్ 3 (ప్రభాతవార్త )**

మండల కేంద్రంలోని భవిత సెంటర్‌లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం ప్రారంభంలో భవిత సెంటర్ నుండి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. దివ్యాంగుల హక్కులు, సంక్షేమంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ర్యాలీ ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.

కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీడీవో వెంకట రంగారావు, ఎం ఈ ఓ కృష్ణమోహన్, జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు అరుణ హాజరై జిల్లా పరిధిలో జరిగిన పారా ఒలిపిక్స్‌లో తృతీయ బహుమతి సాధించిన విద్యార్థినిలను సన్మానించారు. తర్వాత భవిత సెంటర్ లోని పిల్లల కోసం మెమరీ టెస్ట్, పరుగు పందెం, షాట్‌పుట్, ఇతర క్రీడా పోటీలు నిర్వహించగా, విజేతలకు బహు మతులు ప్రదానం చేశారు. పిల్లలు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొనడం అక్కడి వాతావరణాన్ని మరింత ఉత్సాహపరిచింది. దివ్యాంగ పిల్లల ఆరోగ్యం, పోషణ పై ప్రత్యేక శ్రద్ధ చూపేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి మంగళవారం భవిత సెంటర్‌లో ఫిజియోథెరపీ శిబిరం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి ఆలయంలో అన్నదానికి విరాళం

-ఉపాధ్యాయురాలు పద్మావతి కుటుంబం సేవ

**ఉరవకొండ, డిసెంబరు 3 ప్రభాతవార్త**

పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో కొనసాగుతున్న నిత్యాన్నదాన కార్యక్రమానికి పట్టణానికి చెందిన ఉపాధ్యాయురాలు పద్మావతి కుమార్తె భవ్య ప్రియాంక 3వేల రూపాయలు విరాళం అందించారని ఆలయ అన్నదాన సేవా సమితి బాధ్యులు, పంచాయతీరాజ్ డీఈఈ మీనుగ వెంకటేశులు బుధవారం తెలిపారు. మధ్యాన్నం అయ్యప్పస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం విరాళం అందించిన దాతల సమక్షంలో వారి పేరున అయ్యప్ప మాలదారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## అనధికారిక భవనాల క్రమబద్ధీకరణకు బిపియస్ స్కీం

### - ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : మున్సిపల్ కమిషనర్

శ్రీ సత్యసాయి జిల్లా (వైద్యము)డిసెంబర్ 3 ప్రభాతవార్త



మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్

సత్య సాయి జిల్లా పుట్టపర్తి పురపాలక సంఘ పరిధిలో అనధికారికంగా నిర్మించిన భవనాల క్రమబద్ధీకరణ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బి పి ఎస్2025 పథకాన్ని ప్రజలు వినియోగించుకోవాలని పురపాలక సంఘం కమిషనర్ క్రాంతి కుమార్ బుధవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. ఈ పథకం జి.ఒ. ఎం.ఎస్ నెం. 225, తేదీ 12.11.2025 ద్వారా అమల్లోకి వచ్చింది. 1985 జనవరి 1 నుంచి 2025 ఆగస్టు 31 వరకు నిర్మాణ నిబంధనలు ఉల్లంఘించి నిర్మించబడిన భవనాలు, ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మించిన నిర్మాణాలు ఈ స్కీం ద్వారా క్రమబద్ధీకరించుకోవచ్చు. అభ్యర్థులు లైసెన్స్ పొందిన టెక్నికల్ పర్సన్స్ ద్వారా సంబంధిత పత్రాలు రిజిస్టర్ దస్తావేజులు,ఇసి, మార్కెట్ వాల్యూ కాపీ,బిల్డింగ్ ప్లాన్ ,భవనం ఫోటోలు,ఇతర అవసరమైన డాక్యుమెంట్లతో పాటు రూ.10,000 ప్రాథమిక ఫీజు చెల్లించి 12.11.2025 నుంచి 120 రోజుల్లో, అంటే 12.03.2026 లోపు, ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.బిల్డింగ్ ఆనలైజేషన్ స్కీం ద్వారా క్రమబద్ధీకరించుకున్న భవనాలకు ప్రాపర్టీ టాక్స్‌లో అనధికార పెనాల్టీ తగ్గింపు, అలాగే ప్లాన్ అప్రూవల్ సమయంలో మార్టేజ్ చేసిన స్థలాల రిలీజ్ వంటి ప్రయోజనాలు లభిస్తాయని పురపాలక సంఘం ప్రకటించింది.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, నిర్ణీత గడువులోపే దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు.

## కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం ప్రభుత్వం




రైతులకు అవగాహన కలిగిస్తున్న దృశ్యం

మడకశిర టౌన్ డిసెంబర్ 3 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమమే ప్రభుత్వమని రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని అధికారులు తెలిపారు. మడకశిర మండల పరిధిలోని గంగలవాయి పాళ్యం గ్రామం రైతు సేవా కేంద్రంలో ఏపీ సీఎం ఎఫ్, ఆర్ ఎస్ కె, అధికారుల ఆధ్వర్యంలో రైతన్నమీకోసం వారోత్సవాలను అధికారులు, కూటమి నాయకులు నిర్వహించారు. అనంతరం ఆర్ఎస్ కె కార్యాలయంలో అధికారులు మాట్లాడుతూ: రైతులకు ఇన్పుట్ ప్రిపరేషన్, మోడల్స్, ఏటీఎం మోడల్ ఏ గ్రేడ్ ఉపయోగాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఘన జీవామృతం ఎలా తయారు చేయాలి ద్రవ జీవామృతం ఎలా తయారు చేయాలని పద్ధతుల గురించి వివరించడం జరిగిందన్నారు. ఏటీఎం మోడల్ ఎలా చేసుకోవాలి అనేది రైతులకు ప్రయోగాత్మక పరీక్షలు చేసి చూపించడం జరిగిందన్నారు. రైతుల నుంచి అభిప్రాయ సేకరణ తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఆర్ఎస్ కె సిబ్బంది ఏపీ సీఎన్ ఎఫ్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన రాష్ట్ర దాసరి సంక్షేమాభివృద్ధి డైరెక్టర్ గా నియమితులైన ఆనంద్ కృష్ణ కు శుభాకాంక్షలు

మడకశిర డిసెంబర్ 03 ప్రభాతవార్త:



ప్రమాణ స్వీకారం చేస్తున్న ఆనందకృష్ణ

జనసేన రాష్ట్ర దాసరి సంక్షేమాభివృద్ధి డైరెక్టర్ గా ఎం. ఆనంద్ కృష్ణ బధవారం ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంలో ఆయనకు మడకశిర జన సేన నాయకుడు నాగార్జున శుభాకాంక్షలు తెలియజేశారు. నాగార్జున మాట్లాడుతూ ఆయన నాయకత్వంలో బీసీ మరియు దాసరి సమాజ అభివృద్ధి మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆనంద్ కృష్ణ బీసీ మరియు దాసరి సమాజ అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తారని తెలిపారు. జనసేన పార్టీ నుంచి రాష్ట్ర దాసరి సంక్షేమాభివృద్ధి శాఖ డైరెక్టర్‌గా నూతనంగా నియమితులైన ఆనంద్ కృష్ణ ఈరోజు విజయవాడలో ప్రమాణ స్వీకారం చేశారని ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం బీసీ దాసరి సంక్షేమ కార్యాలయంలో ఆయన అధికారికంగా బాధ్యతలు స్వీకరించారని ఈ నియామకం మడకశిర అసెంబ్లీ నియోజకవర్గానికి ఎంతో ఉపయోగపడుతుందని మరియు ఈ ప్రాంతంలో బిసి దాసరి సంఘం సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలను బలోపేతం చేయాలని భావిస్తున్నారని తెలియ జేశారు.

## మంజనాథ్‌కు ఆర్థిక సాయం



మంజనాథ్‌కు ఆర్థిక సహాయం అందిస్తున్న దృశ్యం

మడకశిర డిసెంబర్ 03 ప్రభాతవార్త

మండల పరిధి లోని మైనగానిపల్లి గ్రామానికి చెందిన మంజునాథ్ కు వరప్రసాద్ మరియు బలిజ సంఘం సభ్యులు ఆర్థిక సాయం అంద్నిచారు. మంజునాథ్ తల్లి నాగమ్మ చనిపోవడం జరిగిందదని ఆమె కుమారుడైన మంజునాథ్ కు వరప్రసాద్ వ్యక్తిగత సహాయంగా రూపాయలు 3000 మరియు బలిజ సంఘం సభ్యులు రూపాయలు 2,000 మొత్తం రూపాయలు 5000లను ఆర్థిక సహాయం గాఅందించారు. ఇక ముందు భవిష్యత్తులో ఎటువంటి సహాయం కావాలన్నా జ్ఞానవృక్ష చారిటబుల్ ట్రస్ట్ తరపున సహాయ సహకారాలు అందిస్తామని వారు హమిఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ మాజీ బిజెపి కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జ్ ఎస్.చంద్రశేఖర్, గోపాల్, లక్ష్మీకాంతప్ప,కిష్టప్ప, చిత్తయ్య,నాగేంద్రప్ప, బి. గోపాల్,రంగధామరాజు, మంజునాథ్ మరియు బలిజ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అకాడమీ ఇన్స్ట్రక్టర్స్ కి దరఖాస్తు చేసుకోండి

డి.హిరెహాళ్ డిసెంబరు 3 ప్రభాతవా ర్త

అకాడమీ ఇన్స్ కటర్స్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ లు వేణుగోపాల్, సనోవర్ భాష బుధవారం తెలిపారు. డి.హిరెహాళ్ మండలంలో కాదలూరు జడ్పీ హైస్కూల్ లో ఒక ఎస్. ఏ. హింది, నాగలాపురం జడ్పీ హైస్కూల్ లో ఒక ఎస్.ఏ. హింది పోస్టులు, మూడు ప్రైమరీ స్కూల్ టీచర్స్ పోస్టులు ఖాళీలుగా అనంతపురం డివో గారు ప్రకటించినట్లు ఎంఈఓ లు తెలిపారు. ఈ మేరకు అర్హత కలిగి ఆసక్తి ఉన్న అభ్యర్థులు దరఖాస్తుతో పాటు విద్యార్హతలకు సంబంధించిన జిరాక్స్ కాపీలను జతచేసి డిసెంబర్ 5వ తేది 5 గంటల లోపు డి.హీరెహాల్ ఎంఈఓ కార్యాలయం లో సమర్పించ వలసిందిగా ఎంఈఓ వన్ మరియు ఎంఈఓ 2 తెలిపారు. ప్రైమరీ స్కూల్ అకడమిక్ ఇన్స్ట్రక్టర్ కి 10,000 రూపాయలు మరియు స్కూల్ అసిస్టెంట్ అకడమిక్ ఇన్స్ట్రక్టర్ కి 12,500 పారితోషకం ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని ఎంఈవోలు చెప్పారు.

### మంత్రి సవితమ్మ చేతుల మీదుగా...

## 11 మందికి సీఎం సహాయనిధి చెక్కులు



చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి సవితమ్మ

గోరంట్ల, డిసెంబర్ 2 ప్రభాతవార్త

మంత్రి సవితమ్మ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను బుధవారం మంత్రి సవితమ్మ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బాలకృష్ణచౌదరి, మండల టిడిపి నేత నిమ్మల శ్రీధర్ సమక్షంలో మంత్రి సవితమ్మ మండలంలోని బూదిలివాండ్లపల్లి నారాయణస్వామికి 58,671 రూపాయలు, బి కొత్తపల్లి తండాకు చెందిన శాంతికి 30,028, రెడ్డిచెరువుకట్ట తలారి నరసింహప్పకు 21,883, గోరంట్లకు చెందిన వడ్డీ రంగమ్మకు 31,084, గోరంట్లకు చెందిన బొబ్బిలి హేమసుందర్‌కు 1,43,255, కమ్మవారిపల్లి గొల్ల వర్షినికి 20,395, మల్లాపల్లి ప్రసన్నకు 50,000, గోరంట్ల అబీదకు 42,506, గోరంట్ల మంగళ పద్మనాభంకు 75,796, గంగంపల్లి బాబ్జీనాయక్‌కు 25,530, గంగంపల్లితాండ కృష్ణనాయక్‌కు 25 వేల రూపాయల చెక్కులను మంత్రి సవితమ్మ బాధిత కుటుంబీకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమర్‌ఖాన్, రోహిత్, నరేష్‌యాదవ్, కురువ మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయండి

### కాంట్రాక్టర్ లను కోరిన మున్సిపల్ చైర్మన్



మాట్లాడుతున్న చైర్ పర్సన్ రమేష్

హిందూపురం డిసెంబర్ 3 ప్రభాతవార్త

హిందూపురం మున్సిపాలిటీ పరిధిలో గుత్తే దారులు సత్వరమే అభివృద్ధి పనులను పూర్తి చేయాలని మున్సి పల్ చైర్మన్ రమేష్ కుమార్, మున్సి పల్ కమిషనర్ మల్లికార్జున కోరారు. చైర్మన్ ఛాంబర్ లో బుధవారం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ నేతృత్వంలో పట్టణ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి వివిధ రకాలుగా నిధులు మంజూరు చేయించారని నిధులు సక్రమం గా వినియోగించడంలో ప్రజలకు కావలసిన రహదారులు కాలువ నిర్మాణంలో పనులు వేగవంతంగా చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఇటీవల 15 ఆర్థిక సంఘం నుంచి రెండు కోట్లు, ఎస్సీ సబ్ ప్లాన్ నుంచి రెండు కోట్లు, మరో రెండు కోట్లు అదనంగా కౌన్సిల్ కి రాబోతున్నదని ఈ పనులన్నీ త్వరరితన పూర్తి చేయాలని సూచించారు. బాలయ్య కృషితో 15 కోట్ల రూపాయలు కూడా పనులు చేయవలసి ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగ గుత్తేదారులు ఇప్పటికే తాము చేసిన పనులు సంబంధించిన బిల్లుల విషయంలో పై అధికారులు వల్ల తాము చాలా నష్టపోతున్నామని వారి సమస్యలు లేవనెత్తారు. శాసనసభ్యులు దృష్టికి తీసుకుపోయి పూర్తిగా న్యాయం చేస్తామని ఇప్పటికే చాలా ఆలస్యమైనాయని పనులు వెంటనే చేపట్టాలని గుత్తేదారులు ను చైర్పర్సన్, కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దస్తగిరి, డి.ఈ వాణి, మదన్, లోకేష్, ఏఈ లు శంకర్, రాజేంద్ర, మున్సి పల్ కాంట్రాక్టర్లు ప్రభాకర్, రంగనాథ్, చంద్రశేఖర్, బాలాజీ, తౌసిఫ్, తదితరులు పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్డు నిర్మాణానికి స్థల పరిశీలన



దళితవాడ వీధులను పరిశీలిస్తున్న టిడిపి బృందం

గోరంట్ల, డిసెంబర్ 3 ప్రభాతవార్త

మండలంలోని కమ్మవారిపల్లి పంచాయతీ పరిధిలోని చుందూరువాండ్లపల్లి గ్రామం దళితవాడలో సిమెంటు రోడ్డు నిర్మాణం కోసమే పలు వీధులను మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బాలకృష్ణచౌదరి పరిశీలించారు. ఎన్ఆర్‌జిఎస్ నిధులతో మంత్రి సవితమ్మ చొరవతో దళితవాడలో 5 లక్షల నిధులు మంజూరైన నేపథ్యంలో మండల కన్వీనర్‌తో పాటు టిడిపి సీనియర్ నాయకులు మాజీ సర్పంచు నరేష్, నిమ్మల శ్రీధర్ తదితరులు బుధవారం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని దళితవాడలో సిమెంట్ రోడ్డు నిర్మించేందుకై పలు వీధులను పరిశీలించి నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చుండూరు నరేంద్రరాయల్, కురుబ మహేంద్ర, కురుబ మల్లికార్జున, సుభహన్, రోహిత్, రంగప్ప, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బాబయ్య స్వామి గంధం పూజ

పెనుకొండ డిసెంబర్ 3 (ప్రభాతవార్త)



బాబయ్య స్వామికి గంధం సమర్పిస్తున్న పీఠాధిపతి

దక్షిణ భారత దేశంలో ప్రసిద్ధిగాంచిన పెనుకొండ బాబా ఫక్రుద్దీన్ (బాబయ్యస్వామి) 753వ గంధం పూజ మంగళ రాత్రి రెండు గంటలకు భక్తి శ్రద్ధలతో వైభవంగా జరిగింది. చందన్ మహల్ నుంచి దర్గా పీఠాధిపతి సయ్యద్ నజర్ హుస్సేనీ పవిత్ర గంధం పూలచాదర్ ను తలపై మోసుకొని, మాజీ పీఠాధిపతి తాజ్ బాబా వెంటరాగా పకీర్లు భక్తి పారవశంతో గానం చేస్తూ ఉండగా మత పెద్దలు, ప్రజా ప్రతినిధులు, అధికారులతో పాటు గంధం తీసుకువెళ్లి బాబా ఫక్రుద్దీన్ (బాబయ్య స్వామి)కి సమర్పించారు. ఈ మహత్తర దృశ్యం భక్తులను ఎంతగానో పరవశింపజేసింది. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు రోడ్డు నిబంధనలపై అవగాహన

అగళి, డిసెంబర్ 3 ప్రభాతవార్త

అగళి మండలంలోని ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత విషయమై ఎస్ఐ శోభరాణి అవగాహన కల్పించారు. మద్యం సేవించి ఆటోలను నడపడం, లైసెన్స్, ఇన్సురెన్స్ లేకపోవడం, ఫోన్‌లో మాట్లాడుతూ ఆటో తోలడం, ఆటో సామర్థ్యానికి మించి ప్యాసింజర్లను వేయడం లాంటివి చేయరాదని, రోడ్డు నిబంధనలను పాటించాలని తెలిపారు. కష్టపడి సంపాదించిన డబ్బుతో మద ్యం మత్తుకు ఖర్చు చేయకుండా పిలల్లను భాగా చదివించి ఉన్నత స్థానాలకు తీసుకెళ్లాలని డ్రైవర్లకు ఎస్ఐ హితవు పలికారు.



అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ శోభరాణి ➤

## ఘనంగా విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం



విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

పరిగి, డిసెంబర్ 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని సేవామందిర్ జడ్పి హై స్కూల్‌లో విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ప్రభాకర్ రెడ్డి, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ గాయత్రిలు మాట్లాడుతూ.. విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులకు పాఠశాలలో అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని, భాగా చదివితే భవిష్యత్తులో మంచి ఉద్యోగాల్లో స్థి ర పడవచ్చన్నారు. జిల్లా స్థాయి పారా ఒలంపిక్స్‌లో పరుగు పందెం విభాగంలో సేవా మందిర్ పాఠశాలకు చెందిన తన్మయి, ప్రేమదీప ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లను హెచ్ఎం చేతులు మీదుగా అందజేశారు.

### సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో..

విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పరిగి మండలంలో భవిత సెంటర్‌లో ఎంఇఓ-1 లక్ష్మిదేవి, ఎంఇఓ2 శేషాచలంల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ర్యాలీ నిర్వహించి ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఈఓలు మాట్లాడుతూ.. విభిన్న ప్రతిభావంతులకు ఏర్పాటు చేసిన అన్ని సదుపాయాలను విచ్చేసిన తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థులు ప్రస్తుతం అన్ని రంగాల్లో ప్రతిభ చాటుతున్నారనిన్నారు. అనంతరం హెచ్ఎం. కృపాసత్యరాజ్, సనావుల్లా, కులశేఖర్‌రెడ్డి, మమత, స్పెషల్ టీచర్ గాయత్రి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు, తల్లిదండ్రులకు భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రామాంజినేయులు, అబ్జల్ బాషా, మమత, అనంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతన్న మీకోసం




సమావేశంలో మాట్లాడుతున్న మార్కెట్‌యార్డు డైరెక్టర్ శివరాములు

అగళి, డిసెంబర్ 3 ప్రభాతవార్త

ప్రభుత్వం రైతుల కోసం ప్రత్యేకంగా రైతన్న మీకోసం కార్యక్రమాన్ని గత వారం రోజులుగా నిర్వహిస్తోంది. ప్రతి రైతు సేవా కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు రైతుల ఇళ్లకు సీఎం చంద్రబాబు విడుదల చేసిన పథకాల సమాచారాన్ని కరపత్రాల ద్వారా పంపిణీ చేశారు. రైతులకు పంచ సూత్రాలను వివరించారు. నీటి పొదుపు, సబ్సిడితో విత్తనాలు, ఎరువులు, అందజేయడం, అన్నదాత సుఖీభవ, మంచి ధర గల పంటలు పండటం లాంటి విషయాలను మార్కెట్‌యార్డు డైరెక్టర్ శివరాములు వివరించారు.

## గ్రామీణ ఉపాధి హామీ బిల్లుల చెల్లింపు




చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం డిసెంబర్ 3 ప్రభాతవార్త

గత వైసిపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంకు సంబంధించిన బిల్లులు చెల్లించకుండా ఆపివేయడంతో పనిచేసిన కార్యకర్తలు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కూటమి ప్రభుత్వం ఆగిపోయిన బిల్లులను చెల్లించేందుకు ఆదేశాలు జారీ చేసి, నిధులు విడుదల చేసిందని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. ఇందులో భాగంగా కంబదూరు మండలంలో 2014-19 సంవత్సరాలకు సంబంధించి విత్ హోల్డ్ లో ఉంచబడిన నిధులను కంబదూరు మండలానికి సంబందించిన గ్రామీణ ఉపాధి హామీ బిల్లులను చెక్కుల రూపంలో 200 మంది లబ్ధిదారులకు రూ.18,22,616 విడుదల కాగా రూ. 12,05,534 రైతులకు ఎమ్మెల్యే సురేంద్రబాబు అందజేశారు. త్వరలోనే మిగిలిన రూ. 5,71,890 త్వరలోనే జమ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్మదూరు మాజీ జెడ్పిటిసి రామ్మోహన్ చౌదరి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

### శ్రీ గురు రాఘవేంద్ర స్వామి మఠంలో

## బృందావన ప్రతిష్టాపన మహోత్సవం

కళ్యాణదుర్గం, డిసెంబర్ 3 ప్రభాతవార్త

పట్టణంలో నూతనంగా నిర్మించిన శ్రీ గురు రాఘవేంద్ర స్వామి మఠంలో మంత్రాలయ పీఠాధిపతి సుబుదేంద్ర శ్రీపాద స్వామి అమృత హస్తాలతో బృందావన ప్రతిష్టాపన మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం విచ్చేసిన పీఠాధిపతిని పట్టణంలోని టీ సర్కిల్ నుండి ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో మేళ తాళాలు, విద్యుత్ దీపాల వెలుగుల నడుమ ఊరేగింపుగా శ్రీ రాఘవేంద్ర స్వామిని ఆహ్వానించారు. అనంతరం వేద పండితుల వేదమంత్రాల నడుమ బృందావన ప్రతిష్టాపన మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర కర్ణాటక ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు పాల్గొన్నారు. భక్తులందరికీ అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మఠం నిర్వాహకులు త్రివిక్రమ రావు, పార్థసారథి దాతలు పాల్గొన్నారు



కళ్యాణదుర్గంలో శ్రీ గురు రాఘవేంద్ర స్వామి బృందావన ప్రతిష్టాపన నిర్వహిస్తున్న దృశ్యం

## కోడలిపై చిత్రహింసలు.. మామ అరెస్ట్

కంబదూరు, నవంబర్ 3, ప్రభాతవార్త

కంబదూరు మండలం తిప్పేపల్లిలో వితంతు మహిళ, కోడలు వాణిపై అస్తి తగాదాల విషయంలో చిత్ర హింసలకు గురిచేశారనే ఆరోపణలతో మామ గోవిందప్పపై బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ లోకేశ్ కుమార్ తెలిపారు. రిమాండ్ నిమిత్తం కళ్యాణదుర్గం కోర్టుకు బుధవారం తరలించామన్నారు. వాణి భర్త పవన్ రోడ్డు ప్రమాదంలో గతేడాది చనిపోయారు. అప్పటి నుంచి మామ గోవిందప్ప తనను అస్తి పంపకాల విషయంలో చిత్రహింసలు గురిచేస్తున్నారని ఆమె ఫిర్యాదు చేశారు.

## తిమ్మాపురంలో ఆవు దూడపై చిరుత దాడి

కంబదూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త

కంబదూరు మండలం తిమ్మాపురం గ్రామంలో రైతు కమ్మర జయప్ప పొలం లో కట్టేసిన దూడపై మంగళవారం అర్థ రాత్రి చిరుత దాడిచేసి హతమార్చింది. ఈ ఘటనతో ప్రజలు బయాందోళనకు గురయ్యారు. అటవీ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకొని ,తమకు న్యాయం చేయాలని బాధిత రైతు కోరారు.

## ప్రజల భద్రతకే ముఖ్య ప్రాధాన్యత

### డి.ఎస్.పి. విజయ్ కుమార్



ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న డిఎస్పి విజయ్‌కుమార్

పుట్టపర్తి (కల్చరల్), డిసెంబర్ 03, ప్రభాతవార్త

మహిళలు,ప్రజల భద్రత ముఖ్య ప్రాధాన్యత గా బావించి గ్రామసభల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ స్పష్టం చేశారు. జిల్లా ఎస్ పి ఎస్. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం రాత్రి పుట్టపర్తి మండల పరిధిలోని పెడబల్లి గ్రామంలో " వారధి ప్రోగ్రాం" అనే కార్యక్రమం నిర్వహించారు. నేరాలపై ప్రజలకు డిఎస్పి అవగాహన కల్పించారు.మహిళ భద్రత,మాదక ద్రవ్యాలు వలన కలిగే దుష్ప్రభావలు. సైబర్ సేఫ్టీ, రోడ్డు సేఫ్టీ, శక్తి యాప్, డిజిటల్ మోసాలు మహిళలు, బాలికలపై జరిగే నేరాలు , డ్రంక్ అండ్ డ్రైవ్, బాల్య వివాహాలు ,ఫోక్సో కేసుల , గుడ్ టచ్ బ్యాడ్ టచ్, గంజాయి వంటి మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలు, ఈవ్ టీజింగ్ లపై ప్రజలకు వివరించారు. గ్రామంలో అందరూ కలిసిమెలిసి ఉండాలని ఎలాంటి ఫ్యాక్షన్ గొడవలకు వెళ్లకూడదని తమ పిల్లలను బాగా చదివించుకొని ఉన్నత విద్యావంతులు చేసుకోవాలని సూచించారు. కొత్త వ్యక్తులు ఎవరైనా మీ ప్రాంతంలో సంచరిస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100,112 కు సమాచారం అందించాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఎస్సై లింగన్న గ్రామస్తులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా, అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



విభిన్న ప్రతిభావంతులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

చెన్నేకొత్తపల్లి, డిసెంబర్ 3 ప్రభాతవార్త

మండల కేంద్రమైన, చెన్నేకొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలోని భవిత సెంటర్‌లో దివ్యంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మండల ఎంపిడిఓ బాలకృష్ణ , మండల ఎంఈఓ ప్రసూనకుమార్ నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బాలకృష్ణ మాట్లాడుతూ దివ్యంగుల అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. ఉన్నత విద్యలు, ఉద్యోగాలు సాధిస్తున్నారన్నారు. ప్రభుత్వం వీరి కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని వివరించారు. ఎంఈఓ మాట్లాడుతూ.. దివ్యాంగులను చిన్న చూపు చూడకుండా అందరిని సమానంగా అందరించాలని పిలుపునిచ్చాడు. విజేతలకు ప్రైజ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సహిత ఉపాధ్యాయులు నాగేంద్ర, ఉమాదేవి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, టింబక్టు ఉపాధ్యాయులు, పిల్లలు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## క్లస్టర్ స్థాయి మోడల్స్, ట్రైయిల్ ఫార్మర్స్ శిక్షణ



రైతులకు శిక్షణ ఇస్తున్న దృశ్యం

బెలుగుప్ప, డిసెంబర్ 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని వెంకటాద్రిపల్లి క్లస్టర్, సీర్పి గ్రామాలలో సస్యమిత్ర గ్రూపు సభ్యులు బసవరాజు అనే రైతు పొలంలో క్లస్టర్ స్థాయి మోడల్స్, ట్రైయిల్స్ ఫార్మర్స్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఎఎఫ్ ఎకాలజీ సెంటర్ ఆఫీసర్ నుంచి అగ్రికల్చర్ స్పెషలిస్ట్ వీరభద్రరెడ్డి, సిబిఓ కోఆర్డినేటర్ భాస్కర్‌బాబు, మండల సిబ్బంది ఎంటిఎల్ భవాని, ఎస్‌టిఓ సునీత, సిఇఓ హరీష్, రైతులు పాల్గొన్నారు. సిబిఓ కోఆర్డినేటర్ భాస్కర్‌బాబు ప్రకృతి వ్యవసాయం చేసుకోవడం వల్ల ఉపయోగాలను వివరించారు. ఎటిఎం మోడల్స్ ప్లాంట్స్ వేసుకోవడం వలన ఉపయోగాలను, చుట్టు అంతర పంటల సరిహద్దు పంటలు వేసుకోవడం వలన ఉపయోగాలు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా విభిన్న ప్రతిభవంతుల దినోత్సవం

గుడిబండ డిసెంబర్ 3 ప్రభాతవార్త



విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కేశవరెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు ప్రభుత్వం సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత చేరుకోవాలని సూచించారు. తదనంతరం పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు గోవిందప్ప,భవిత కేంద్రం ఉపాద్యాయులు సరస్వతి, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ లైన్ దరఖాస్తులను నాణ్యతతో పరిష్కరించాలి

పుట్టపర్తి, డిసెంబరు 03, ప్రభాతవార్త

జిల్లాలో భూముల సర్వే సరిహద్దు నిర్ధారణ నిమిత్తం అందే ఎఫ్ లైన్ దరఖాస్తులను నాణ్యతతో వేగంగా పరిష్కరించి ప్రజల సంతృప్త స్థాయి పెరిగేలా బాధ్యతాయుతంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ మండల సర్వేయర్లు, డిప్యూటీ సర్వేయర్లను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ హాలులో భూమి సర్వే సరిహద్దు నిర్ధారణ కొరకు అందిన ఎఫ్ లైన్ దరఖాస్తుల పరిష్కారం పై మండల సర్వేయర్లు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ సర్వేయర్లతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా నవంబర్ మాసంలో సర్వే సరిహద్దు నిర్ధారణ కొరకు 175 దరఖాస్తులు అందాయని, వాటిలో కొన్ని ఆమోదించగా, నిబంధనలకు అనుగుణంగా లేని వాటిని తిరస్కరించడం జరిగిందన్నారు. ఇంకనూ మిగిలిన వాటిని ఎస్ఎల్ఏ పరిధిలోపు పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఏ పరిధిలోకి వెళ్లకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించేలా కృషి చేయాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, సర్వే శాఖ ఏడి విజయశాంతి, మండల సర్వేయర్లు, డిప్యూటీ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

